# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-3 19-1-2015

తెలంగాణలో సౌర విద్యుత్ టెండర్లను త్వరలో ఖరారు చేసి పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశించారు. సచివాలయంలో సోమవారం విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించారు. విద్యుత్ శాఖ మంత్రి పి.లక్ష్మారెడ్డి, జెన్ కో ఛైర్మన్ ప్రభాకర్ రావు, విద్యుత్ శాఖ కార్యదర్శి అరవిందకుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం గతంలో 500 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి కోసం టెండర్లు పిలిచింది. ఈ టెండర్లలో తక్కువ ధర కోట్ చేసిన వారివి ఖరారు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఇక ముందు కూడా తెలంగాణలో సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించాలని వివరించారు. ఇందుకోసం గరిష్టధరకు రూ.6.45 గా నిర్ణయించారు. ఈ ధరకు అనుగుణంగా సౌర విద్యుత్ చేయడానికి ముందుకొచ్చిన వారి నుంచి దరఖాస్తులు తీసుకుని, నెలరోజుల్లోగా ఖరారు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు.

---

సిపిఆర్ఓ టు సిఎం